సజీవ ప్రపంచం

జీవులు – వాటి లక్షణాలు

1. జీవం ఉన్న వాటిని ఏమంటారు?

జ. జీవులు

2. జీవుల పరిమాణంలో కలిగే శాశ్వత మార్పు?

జ. పెరుగుదల

3. జీవితకాలమంతా పెరుగుదల చూపే జీవులు?

జ. మొక్కలు

4. చలించడానికి జంతువుల కలిగి ఉండే అంగాలు?

జ. చలనాంగాలు

5. జంతువుల్లో ఉండి మొక్కల్లో లేని లక్షణం?

జ. చలనం

6. జీవితకాలమంతా నేలలో స్థిరంగా పాతుకొని ఉండే జీవులు?

జ. మొక్కలు

7. ఆకుపచ్చని మొక్కలు ఆహారాన్ని ఏ ప్రక్రియ ద్వారా స్వయంగా తయారుచేసుకుంటాయి?

జ. కిరణజన్య సంయోగక్రియ

8. మొక్కల్లో కిరణజన్య సంయోగక్రియ జరిగే ప్రదేశం ?

జ. హరిత రేణువులు

9. కిరణజన్య సంయోగక్రియకు అవసరమైన కారకాలు ?

జ. నీరు, కార్బన్ డైఆక్సైడ్, సూర్యరశ్మి, హరితరేణువులు

10. జంతువులు ఆహారం కోసం వేటిపై ఆధారపడతాయి?

జ. మొక్కలపై

11. పనులు చేయడానికి మనిషికి కావల్సింది?

జ. శక్తి

12. ఆహారంలో ఇమిడి ఉండే శక్తి ఏ క్రియ ద్వారా వినియోగపడే శక్తిగా మారుతుంది?

జ. శ్వాసక్రియ

13. గాలిలో ఆక్సిజన్‌ను గ్రహించి, కార్బన్‌డైఆక్సైడ్‌ను తిరిగి పంపడానికి జీవులకు కావల్సిన అవయవాలు?

జ. శ్వాసావయవాలు

14. మొప్పలు శ్వాసావయవాలుగా కలిగిన జీవులు?

జ. చేపలు

15. కప్పలో శ్వాసావయవాలు ?

జ. ఊపిరితిత్తులు, చర్మం

16. ఊపిరితిత్తులు శ్వాసావయవాలుగా కలిగిన జీవులు ?

జ. తొండ, పక్షి, మానవుడు

17. జీవక్రియలు జరిగేటపుడు ఏర్పడిన వ్యర్థ పదార్థాలను బయటకు పంపే ప్రక్రియ?

జ. విసర్జనం

18. వ్యర్థ పదార్థాలను తమ రక్షణ కోసం ఉపయోగించుకొనే జీవులు ?

జ. మొక్కలు

19. వివిధ ప్రేరణలకు ప్రతిస్పందించే లక్షణం కలిగినవి?

జ. జీవులు

20. బాహ్య ప్రేరణలకు మొక్కలు చూపే ప్రతిస్పందనలకు ఉదాహరణ?

జ. 1. తామర పువ్వులు పగలు వికసించడం
2. కలువలు రాత్రిళ్లు వికసించడం
3. ప్రొద్దుతిరుగుడు పువ్వు సూర్యుని వైపు తిరగడం

21. తామర పువ్వులు పగలు వికసించడానికి కారణం?

జ. బాహ్య ప్రేరణ

22. జీవులు ఏ జీవక్రియ ద్వారా తమ సంతతిని వృద్ధి చేసుకుంటాయి?

జ. ప్రత్యుత్పత్తి

23. ముట్టుకుంటే ఆకులు ముడుచుకునే మొక్క ?

జ. అత్తిపత్తి మొక్క (Touch me not plant)